నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

# యాదాద్రి భువనగిరి

ఆదివారం 5 నవంబర్ 2023 | SUNDAY, NOVEMBER 5, 2023 | YADADRI BHUVANAGIRI | పేజీలు PAGES : 12

# నిశిరాత్రి కరెంట్ హత్యలు

## సమైక్య పాలనలో రాత్రి కరెంట్‌కు బలైన రైతులు

2010 నుంచి 2014 వరకు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 290 మంది మృత్యువాత

ఆర్థికంగా కుంగిపోయిన బాధిత కుటుంబాలు

నాడు రోజుకు రెండు, మూడు గంటల కరెంటే



ఎప్పుడొస్తుందో.. ఎప్పుడు పోతుందో తెలియని దుస్థితి

రాత్రిళ్లు బోరు బావుల కాడ రైతుల పడిగాపులు

కరెంట్ షాక్, పాముకాట్లతో మృత్యుఘోష

స్వరాష్ట్రంలో 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా

నాణ్యమైన కరెంట్‌తో తీరిన కష్టాలు

కాంగ్రెస్‌ను నమ్మితే కరెంట్ కాట కల్సినట్టే అంటున్న రైతాంగం

5లో..



సాగును నమ్ముకున్న రైతుల కష్టాలు సమైక్య పాలనలో అన్నీ ఇన్నీ కావు. బంగారం లాంటి భూములకు సైతం సాగునీటి వసతి కల్పించలేకపోయిన పాలకులు.. భూగర్భ జలం ఆధారంగానే బోర్లు, బావులతో వ్యవసాయం చేద్దామనుకున్న రైతులకు ఎన్నడూ సరిగ్గా కరెంట్ ఇచ్చింది లేదు. కేవలం రోజుకు రెండు, మూడు గంటల సరఫరా. అదీ ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియదు. ఫలితంగా పంటను కాపాడుకునేందుకు నిత్యం రైతుల ఆందోళనలు, ధర్నాలు, సబ్ స్టేషన్ల ముట్టడి కొనసాగుతుండేవి. అర్ధరాత్రి కరెంట్ పాపానికి వందల మంది రైతుల షాక్ గుర్రై, పాము కాట్లతో బాయిల కాడ మృత్యువాత పడ్డారు. 2010 నుంచి 2014 వరకు కేవలం నాలుగేండ్లలోనే ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 290 మంది రైతులు ఇలా కన్ను మూశారు. 50 మందికిపైగా దివ్యాంగులుగా మారారు. ఫలితంగా అప్పటి వరకూ ఉన్నంతలో ఎంతో కొంత బాగున్నా ఆయా కుటుంబాలు చీకట్లోకి వెళ్లిపోయాయి. ఇదంతా కాంగ్రెస్ పాలనలో జరిగిందే. మళ్లీ ఇప్పుడు ఎన్నికల సమయాన కల్లబొల్లి మాటలతో కాంగ్రెస్ నాయకులు మభ్య పెట్టే ప్రయత్నం చేస్తుండగా రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆనాటి భయానక రోజులను గుర్తు చేసుకుంటూ మండిపడుతున్నారు. కాంగ్రెస్‌కు అవకాశమిస్తే మళ్లీ కరెంట్ కష్టాలను కొనితెచ్చుకున్నట్టేనని చెప్తున్నారు.

– *యాదాద్రి భువనగిరి, నవంబర్ 4 (నమస్తే తెలంగాణ)*

## సీఎం కేసీఆర్ మలి విడుత ఎన్నికల ప్రచారం

# షెడ్యూల్ ఖరారు

14న హాలియాలో బహిరంగ సభ

20న నకిరేకల్, నల్లగొండలో..

21న సూర్యాపేటలో..

తొలి విడుతలో 8 నియోజకవర్గాల్లో పూర్తి



నల్లగొండ ప్రతినిధి, నవంబర్4(నమస్తే తెలంగాణ) : బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ మలి విడుత ఎన్నికల ప్రచారం ఖరారైంది. ఈ నెల 13వ తేదీ నుంచి మొత్తం 54 బహిరంగ సభల్లో కేసీఆర్ పాల్గొని పార్టీ అభ్యర్థుల తరపున ప్రచారం నిర్వహించనున్నారు. అందులో భాగంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో మిగిలిన నాలుగు నియోజకవర్గాల్లో సీఎం కేసీఆర్ పర్యటించనున్నారు. ఈ నెల 14న హాలియాలో

మిగతా 7లో...

# మోసగాళ్లకు ఓటుతో బుద్ధి చెప్పాలి





ఆలేరులో మహిళలను ఆప్యాయంగా పలుకరించి ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డి

అవినీతికి కేరాఫ్ కాంగ్రెస్

సంక్షేమం, అభివృద్ధికి చిరునామా బీఆర్ఎస్

దేశంలో 24 గంటల కరెంట్ ఇచ్చే ఏకైక రాష్ట్రం తెలంగాణే

గ్రామాలు, పట్టణాల అభివృద్ధిని చూసి ఆదరించండి

బీఆర్ఎస్ ఆలేరు అభ్యర్థి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

ఆలేరులో ఎన్నికల ప్రచారం.. నీరాజనాలు పలికిన జనం

2లో..





భువనగిరిలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి తరపున నామినేషన్ వేస్తున్న రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు కొలుపుల అమరేందర్

## రెండో రోజు 5 నామినేషన్లు

ఆలేరుకు ఒకటి, భువనగిరికి 4

అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతున్నది. రెండో రోజు శనివారం 5 నామినేషన్లు దాఖలయ్యాయి. భువనగిరిలో బీఆర్ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి తరపున రెండు నామినేషన్ సెట్లను నల్లమాసు పాండరి గౌడ్, కొలుపుల అమరేందర్ గౌడ్ దాఖలు చేశారు. అలాగే ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్ వేశారు. ఆలేరులో ఒక నామినేషన్ దాఖలయ్యింది. ఇప్పటివరకు మొత్తం 7 నామినేషన్లు వచ్చాయి.



## కాంగ్రెస్‌కు ఓటు వేసి

# కష్టాల పాలవ్వొద్దు

సీఎం కేసీఆర్ పాలనలోనే మరింత అభివృద్ధి

ఎవరెన్ని కుట్రలు పన్నినా బీఆర్ఎస్‌దే విజయం

ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ భువనగిరి అభ్యర్థి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

3లో..

బీబీనగర్ : కొండమడుగులో దివ్యాంగుడితో మాట్లాడుతున్న బీఆర్ఎస్ భువనగిరి అభ్యర్థి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి